అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో రెండో రోజు మంగళవారం పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పి ప్రతాప్‌శివకిషోర్

నిలకడగా గోదావరి వరద

ముంపులోనే గుండేటి వాగు, ఎద్దువాగు కాజ్‌వేలు - మిర్చి సాగుకు అదును దాటుతుందని రైతుల ఆవేదన

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

నాలుగు రోజులుగా పెరుగుతూ వస్తున్న గోదావరి వరద మంగళవారం నిలకడగా ఉంది. భద్రాచలంలో సోమవారం 39.4 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం మంగళవారం స్వల్పంగా తగ్గి 38.6 అడుగులకు చేరింది. భద్రాచలంలో గోదావరి వరద తగ్గినా అక్కడ మాత్రం నిలకడగా ఉంది. ఇప్పటికే నాలుగు రోజులుగా దాచారం-కుక్కునూరు మధ్య గుండేటి వాగు కాజ్‌వే ముంపులోనే ఉండటంతో వాగు అవతల ఉన్న 12 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచే ఉన్నాయి. గోదావరి వరద పెరుగుతూ, తగ్గుతూ దోబూచులాడుతుండటంతో మండలంలో మిర్చి సాగు చేసే రైతులు అదును దాటుతుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

పోలవరం వద్ద గోదావరి ఉధృతి

వేలేరుపాడు రూరల్: గోదావరి వరద పెరగకపోయినా తగ్గకుండా నిలకడగా ఉండటంతో మండలంలో ముంపు సమస్య అలానే ఉంది. భద్రాచలంలో స్వల్పంగా తగ్గినా మండలంలో గోదావరి పరివాహక ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ఇప్పటికే మూడు రోజులుగా కొయిదా వెళ్లే మార్గంలో ఎద్దు వాగు కాజ్‌వేపై నీరు ఉండటంతో కొయిదా, కట్కూరు తదితర సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వివిధ పనుల రీత్యా మండల కేంద్రానికి చేరుకోవడానికి నానాఅవస్థలు పడుతున్నారు.

పోలవరం నుంచి 7,68,922 క్యూసెక్కుల జలాలు విడుదల

పోలవరం: అల్పపీడన ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనదులు శబరి, సీలేరు, మంజీర, ప్రవర, ఇంద్రావతి ఇతర నదుల జలాలు గోదావరిలో కలిసి వరద పోటెత్తుతోంది. మంగళవారం సాయంత్రానికి పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం మరింత పెరిగింది. పోలవరం నుంచి 7,66,812 క్యూసెక్కుల జలాలు దిగువకు విడుదల చేసినట్లు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 31.600 మీటర్లు, స్పిల్వే దిగువన 22.750 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

తొలగించిన విఐఎలను విధుల్లోకి తీసుకోవాలి

జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లాలో అక్రమంగా తొలగించిన విఐఎలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఆన్‌లైన్ వర్క్ పేరుతో విఐఎలపై వేధింపులు ఆపాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి వెలుగు విఐఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అన్యాయంగా తొలగించిన విఐఎలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని, వివోఎలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెద్దఎత్తున నినదించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాషిణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎప్పటి నుండో విధులు నిర్వర్తిస్తున్న విఐఎలను రాజకీయ వేధింపులకు గురి చేస్తూ తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విఐఎల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా వేతనాలు లేక విఐఎలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యాప్‌ల పేరుతో విఐఎలకు సంబంధం లేని అనేక పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విఐఎలకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.ఇస్సాక్, జి.గోపి, కుమార్ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎం.ఆమని, మరియమ్మ, బి.ఆదిలక్ష్మి, డి.కుమారి, ఇందిర, టి.విమల, ఎ.రాజ్యలక్ష్మి, రాధారాణి, నాగ దుర్గాదేవి, సి.హెచ్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో నినదిస్తున్న విఐఎలు

దానగూడెం ఘటనలో మరొకరు అరెస్టు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

కైకలూరు పట్టణంలోని దానగూడెంలో దళితులపై దాడి చేసిన ఘటనలో ఇప్పటి వరకు ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏడో ముద్దాయిగా ఉన్న కొల్లి వీర వెంకట సత్య వరప్రసాద్ అలియాస్ కొల్లి బాబి మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో లొంగిపోయాడు. బాబిని మంగళవారం సాయంత్రం కోర్టులో హాజరుపర్చారు. ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల ఐదో తేదీన కైకలూరు పట్టణ పరిధిలోని కాపులపేటకు చెందిన కొందరు వ్యక్తులు దానగూడెం గ్రామానికి చెందిన దళితులపై దాడికి పాల్పడ్డారు. వీరిలో ఒక యువకుడు కత్తిపోట్లకు గురవ్వగా, పలువురు గాయాల పాలయ్యారు. కత్తిపోట్లకు గురైన యువకుడు అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దళితులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నంతోపాటు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిలో భాగంగా ఎనిమిది మంది ముద్దాయిలను అరెస్టు చేశారు. ఏడో ముద్దాయిగా ఉన్నకొల్లి బాబి డిఎస్‌పి ఎదుట లొంగిపోగా అరెస్టు అనంతరం మంగళవారం సాయంత్రం వైద్య పరీక్షల నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి కైకలూరు కోర్టుకు తరలించారు.

పోలీసుల అదుపులో కొల్లి బాబి

కొల్లి బాబిపై కేసుల చిట్టా పెద్దదే!

కైకలూరు పట్టణం, రూరల్ ప్రాంతాల్లో కొల్లి బాబిపై 420 కేసులు ఎనిమిది పెండింగ్లో ఉన్నాయి. ఒక చెక్ బౌన్స్ కేసులో ఇతనిపై వారెంట్ పెండింగ్‌లో ఉంది. కైకలూరు పట్టణంలో ఓ రిపోర్టర్‌పై దాడి చేసిన ఘటన కేసు పెండింగ్‌లో ఉంది. కైకలూరులో ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి పలు దందాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

కాటి కాపరుల సమస్యలు పరిష్కరించాలి

పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజుకు వినతి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

కాటి కాపరుల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), కాటికాపర్ల సంఘం ఆధ్వర్యాన పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం మండలంలోని బర్రింకలపాడులో ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో బాలరాజుకు వినతిపత్రం అందజేసినట్లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాటికాపరులుగా పని చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మృతదేహాలను గుంతలు తీసి పూడ్చడం, కాల్చడం వంటి పనులు చేస్తుంటారని, అట్టి వారిని కార్మికులుగా గుర్తించాలని కోరారు. వాళ్ల శ్రమను గుర్తించి నాలుగో తరగతి ఉద్యోగులుగా ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా కల్పించాలని, పిల్లలకు ప్రయివేటు స్కూళ్లలో ఉచిత విద్య అందించాలని, పని చేయలేని వృద్ధులకు రూ.8 వేలు పెన్షన్ ప్రభుత్వం ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎంఎల్‌ఎ స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కాటి కాపరి సంఘం నాయకులు అమిర్ల వెంకటేశ్వరరావు, కొల్లి సుబ్బారావు, సత్యనారాయణ, తగరం దుర్గయ్య, లక్ష్మయ్య, జయరాజ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న నేతలు

బాలికల్లో ధైర్యం నింపుతున్న శక్తి టీమ్‌లు

భీమడోలు సిఐ యుజె.విల్సన్

ప్రజాశక్తి - భీమడోలు

పోలీసులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల, కాలేజీ యాజమాన్యాల కమిటీ సభ్యుల సంయుక్త సహాయ సహకారాలతో శక్తి టీమ్ నిర్వహిస్తున్న కార్యకలాపాలు బాలికల్లో భద్రతా భావాన్ని, ధైర్యాన్ని పెంచుతున్నాయని భీమడోలు సిఐ యుజె.విల్సన్ అన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం భీమడోలు ఎస్‌ఐ సుధాకర్, శక్తి టీమ్ సభ్యులతో కలిసి భీమడోలులోని ముఖ్యమైన ప్రాంతాల్లో గస్తీ నిర్వహించారు. భీమడోలు బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. పలుచోట్ల అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పలుచోట్ల అవగాహన కల్పించారు. చట్టాల గురించి వివరించారు. వారి హక్కులు, రక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. డయల్ 121, 181, శక్తి టోల్ ఫ్రీ నెంబర్ల పట్ల అవగాహన కల్పించడం, విస్తృతస్థాయి ప్రచారం చేయడం వల్ల బాలికల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని వివరించారు.

భీమడోలు బస్టాండ్‌లో సిఐ, ఎస్‌ఐ

ఏలూరు మెడికల్ కళాశాలపై బహిరంగ చర్చకు రండి

వైసిపి నేతలకు ఎంఎల్‌ఎ చంటి సవాల్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరులో నూతన మెడికల్ కాలేజీ నిర్మాణం విషయంలో బహిరంగ చర్చకు రావాలని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి వైసిపి నేతలకు సవాల్ విసిరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడికల్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మీడియాతో మాట్లాడుతూ వైసిపి హయాంలో కళాశాల నిర్మాణం పూర్తి చేశామంటూ వైసిపి నేతలు కేకులు కట్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వారు పనులు ఎక్కడ పూర్తి చేశారో నిరూపించాలని, దానిపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎంఎల్‌ఎ చంటి స్పష్టం చేశారు. ప్రజల్లో అసత్యాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో గతంలో వచ్చిన 11 సీట్లు కూడా వైసిపికి మిగలవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నదే అసలు మెడికల్ కళాశాల అని, ఈ నిర్మాణం సైతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే జరిగిందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కళాశాల నిర్మాణాన్ని వేగవంతంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఇడా ఛైర్మన్ శివప్రసాద్, నగర ప్రెసిడెంట్ చోడే వెంకటరత్నం, మాజీ ఎఎంసి ఛైర్మన్ పూజారి నిరంజన్, హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎంఎస్.రాజు, టిడిపి నాయకులు బెల్లంకొండ కిషోర్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ చంటి

ఏలూరు సిఆర్‌ఆర్‌లో విద్యార్థుల అవగాహన

'ఓజోన్ పొరను కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత'

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా మంగళవారం స్థానిక సర్ సిఆర్ రెడ్డి అటానమస్ కళాశాలలో రసాయన శాస్త్రం, జంతు శాస్త్రం, వృక్ష శాస్త్రం, ఐ.క్యూ ఎసి ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించి ఓజోన్ డే ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కెఎస్.విష్ణుమోహన్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనములు, ఇంట్లో ఉపయోగించే ఫ్రిజ్, ఏసిల వలన రసాయనాలు ఎక్కువగా వెలువడి ఓజోన్ పొర మందమును తగ్గించి ఆల్ట్రా-వైలెట్ కిరణములు భూమిని తాకడం వల్ల జీవరాశులకు ప్రమాదం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కెఎ.రామరాజు, వైస్ ప్రిన్సిపల్ కె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మొక్కలు అధికంగా నాటుట, ఏకోఫ్రెండ్లి ఎరువులు వాడుట ద్వారా ఓజోన్ పొరను కాపాడవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి విఎఎన్.సతీష్, ఐక్యూ ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.రాము పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

ముసునూరు : ఓజోన్ పొరను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు పేర్కొన్నారు. మండలంలోని మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓజోన్ సాంకేతిక నామమైన 03 రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1994వ సంవత్సరం నుంచి ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16వ తేదీన ఓజోన్ పరిరక్షణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందని విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

జీలుగుమిల్లి : వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. మంగళవారం ఎంపిపి కోర్స పోసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి పలు శాఖలకు సంబంధించి పురోగతిని అధికారులు వివరించారు.

యువతకు ఆదర్శం మల్లికార్జునాచారి జీవితం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలోని లక్కవరం గ్రామంలో ప్రముఖ కమ్యూనిస్టు ఉపాధ్యాయ ఉద్యమ నేత, అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్త గొల్లపల్లి మల్లికార్జునాచారి 94వ జయంతి కార్యక్రమం వారి స్వగృహంలో ప్రజానాట్యమండలి జిల్లా గౌరవాధ్యక్షులు, కళారత్న అవార్డు గ్రహీత సబ్బి కనకారావు అధ్యక్షతన జరిగింది. అరసం రాష్ట్ర కార్యదర్శి బిఎన్ సాగర్ మాట్లాడుతూ మల్లికార్జున రావుతో తనకున్న పరిచయాన్ని గుర్తుచేశారు. ఆయన జీవితం ఆదర్శనీయమని కొనియాడారు.

విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం

ముదినేపల్లి : అమరావతికి జీవం పోద్దాం, రూ.116 సహాయం చేద్దాం కార్యక్రమానికి ముదినేపల్లి స్వామ్ ఐటిఐ కళాశాల విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని డాక్టర్ మనోజ్ అన్నారు. ముదినేపల్లి స్వామ్ ఐటిఐ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ కూనపరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సిబ్బంది, విద్యార్థులు స్కాన్ చేసి రూ.116 సాయం పంపించారు.

డ్రగ్స్‌పై అవగాహన

ఏలూరు స్పోర్ట్స్ : విద్యార్థి దశ నుండే డ్రగ్స్‌పై అవగాహన కలిగి ఉండడంతో వారి భవితవ్యాలను కాపాడుకునేందుకు పూర్తిస్థాయి విశ్లేషణ ఉంటుందని జిల్లా అదనపు ఎస్‌పి నక్క సూర్యచంద్రరావు తెలిపారు. ఏలూరు నగరంలోని రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం డ్రగ్స్‌పై భారీ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పితో పాటు పలువురు పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే చర్యలు

జిల్లా వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దర్భగూడెం, కామయ్యపాలెం సొసైటీలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలలో ఉన్న ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 1000 టన్నుల వరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మండలవ్యాప్తంగా 50 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులెవరూ యూరియా కోసం ఇబ్బందిపడొద్దని రైతులకు సూచించారు. ప్రయివేటు డీలర్లు ఎరువుల దుకాణాల్లో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి రైతులకు ఈ పాస్ ద్వారా అమ్మకాలు జరపాలని తెలిపారు. ఎరువులను అధిక రేట్లకు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే అట్టి డీలర్ల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బుజ్జిబాబు, వ్యవసాయాధికారి కె.గంగాధర్, హార్టికల్చర్ అసిస్టెంట్ దీపిక, సొసైటీ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి హబీబ్ భాషా

డిమాండ్లు పరిష్కరించకపోతే దశలవారీ ఉద్యమం

జెఎసి ఛైర్మన్ ఎస్.కృష్ణయ్య

అభివాదం చేస్తున్న నేతలు

ఏలూరు సిటీ : తమ న్యాయమైన 17 డిమాండ్లతో కూడిన జాబితాను విద్యుత్ సంస్థల యాజమాన్యానికి ఇప్పటికే అందజేశామని, తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని జెఎసి ఛైర్మన్ ఎస్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జెఎసి సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం ఏలూరులోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని అన్నారు. విద్యుత్ ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు పూర్తి వైద్య ఖర్చులు చెల్లించాలని, జిపిఎఫ్‌తో కూడిన పెన్షన్ నిబంధనలను ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్, లేబర్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఎంవి.రాఘవరెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సిఆర్‌ఆర్ పూర్వ విద్యార్థుల సంఘానికి ఎంఎల్‌ఎ విరాళం

దెందులూరు : ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘానికి మెరిట్ విద్యార్థుల స్కాలర్‌షిప్ నిమిత్తం దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ ట్రస్ట్ తరపున రూ.ఐదు లక్షలు విరాళం ప్రకటించారు. వార్షిక సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కళాశాల పూర్వ విద్యార్థులైన చింతమనేని, ఐపిఎస్ అధికారి గంగాధర్‌ని సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతిగాంచిన సిఆర్‌ఆర్ విద్యాసంస్థలో పూర్వ విద్యార్థుల సంఘాన్ని స్థాపించి అందులో 700 మంది పూర్వ విద్యార్థులు సభ్యులుగా ఉండటం, అదేవిధంగా ప్రతి యేటా సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం ఎంతో అభినందనీయమని తెలిపారు.

డిఎల్‌పిఒగా సుబ్బరాయన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం డిఎల్‌పిఒగా ఆకుల వెంకట సుబ్బరాయన్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుబ్బరాయన్ మాట్లాడుతూ తాను ద్వారకాతిరుమలలో డిప్యూటీ ఎంపిడిఒగా పని చేశానన్నారు. ఉద్యోగోన్నతిపై డిఎల్‌పిఒగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

మెయిన్‌లో



సమావేశంలో మాట్లాడుతున్న తెల్లం దుర్గారావు

నేవీ ఆయుధ డిపోను తరిమికొడతాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలు

నేటి నుంచి త్రీఫేజ్ విద్యుత్ క్రమబద్ధీకరణ

ఏలూరు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కెఎం.అంబేద్కర్

భీమడోలు : భీమడోలు 220 కెవి సామర్థ్యపు విద్యుత్ ఉప కేంద్రంలో ఈనెల 17, 18, 19 తేదీల్లో చేపట్టనున్న మరమ్మత్తు పనుల కారణంగా త్రీఫేస్ విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించడంతోపాటు సరఫరా సమయాల్లో మార్పు చేసినట్లు ఏలూరు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెఎం.అంబేద్కర్ తెలిపారు. విద్యుత్ కేంద్రంలో బ్రేకర్ల మార్పిడి, మరమ్మత్తు పనులతో పాటు ఇతర అంశాలను చేపట్టనున్నామన్నారు. దీనిలో భాగంగా వ్యవసాయ విద్యుత్, రక్షిత నీటి పథకాలకు సరఫరా చేసే విద్యుత్, ఇతర విద్యుత్ సరఫరాల సదరు నిర్ణీత తేదీలలో ఉదయం 2 గంటల నుంచి 9 గంటల వరకు, తిరిగి సాయంత్రం 10 గంటల నుంచి 12 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో భీమడోలు, ద్వారకాతిరుమల, పెదవేగి, దెందులూరు, ఏలూరు రూరల్‌లలో గల విద్యుత్ ఉపకేంద్రాలకు చెందిన వినియోగదారులు విద్యుత్ సరఫరా వేళలను పరిగణనలోనికి తీసుకోవాలని, ట్రాన్స్‌కోకు సహకరించాలని ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోరారు.

రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

దెందులూరు : విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి 19 వరకు జరుగుతున్న రణభేరి కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడివాకలంకలో జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నంబూరి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ప్రభుత్వాధినేతల మాటల్లో కనిపించే ప్రేమ చేతల్లో కనిపించడం లేదని, సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

ఘనంగా బొర్రా చలమయ్య పుట్టినరోజు

కేక్ కట్ చేస్తున్న చలమయ్య

ముదినేపల్లి : ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త, బిసి నాయకులు బొర్రా చలమయ్య జన్మదిన వేడుకలు మంగళవారం మండలంలో బిసి నాయకులు ఘనంగా నిర్వహించారు. సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ కొంకి నాగరాజు ఆధ్వర్యంలో సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో రాత్రి కేక్ కట్ చేసి బొర్రా చలమయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరసా ఏడుకొండలు, జోగి రామకృష్ణ, బత్తుల గోపి, చలమయ్య అభిమానులు, బిసి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ

నూజివీడు టౌన్ : మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలోని ఎంపీ ఎలిమెంట్రీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎస్.జమలయ్య మంగళవారం తనిఖీ చేశారు. బోర్డుపై రాసివున్న అక్షరాలను విద్యార్థులతో చదివించి, విద్య పట్ల వారికి ఉన్న శ్రద్ధ శక్తులను పరిశీలించారు. విద్యా బోధన, హాజరు శాతం, చదువు పట్ల విద్యార్థులలో ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. పాఠశాలకు విద్యార్థులు నూరు శాతం హాజరయ్యేలా చూడాలన్నారు.పాఠ్యాంశాలతోపాటు క్రీడలు, పలు సాంస్కృతిక అంశాలు, సృజనాత్మక శక్తిలో ప్రగతి సాధించాలన్నారు.

రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి : జెడ్‌పిటిసి

టి.నరసాపురం : మండలంలో అధ్వాన్నంగా ఉన్న రోడ్ల అభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలని జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణరాజు(సూరిబాబు) సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి దారబోయిన లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా హాజరైన సూరిబాబు మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా రోడ్ల సమస్య వల్ల ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి అభివృద్ధికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, కనీసం తాత్కాలిక మరమ్మతులైనా వెంటనే చేపట్టాలని ఆర్‌అండ్‌బి ఎఇకి సూచించారు. ఎంపిడిఒ జి.నగరాజకుమారి, తహశీల్దార్ టి.సాయిబాబా పాల్గొన్నారు.

20న హెల్త్ క్యాంప్

భీమడోలు : భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం వేదికగా ఈనెల 20వ తేదీన స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 'హెల్త్ క్యాంపు' నిర్వహించనున్నట్లు పర్యవేక్షకులు డాక్టర్ ఎస్.సునీత తెలిపారు. ఈనెల 17వ తేదీ నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు నిర్వహించే క్యాంపులలో భాగంగా కౌమార దశ నుంచి అన్ని వయస్సులున్న మహిళలకు(15-49 సంవత్సరాల మధ్య వయస్సు గల) వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలు, రక్తదాన శిబిరాలు దేశవ్యాప్తంగా కొనసాగుతాయన్నారు. ఇదే క్రమంలో 20వ తేదీన భీమడోలులో నిర్వహించే ఆరోగ్య శిబిరంలో బిపి, షుగరు, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, ఆరోగ్య సేవలు, ఆరోగ్య సంరక్షణ సులభతరం చేసే విధానాలు, ఆరోగ్యవంతమైన జీవనశైలి, స్వస్థతపై అవగాహన, పౌరుల క్రియాశీల భాగస్వామ్యం అంశాలపై అవగాహన, ఇతర కార్యక్రమాలు ఉంటాయని డాక్టర్ ఎస్.సునీత తెలిపారు.

మహిళల ఆర్థిక పరిపుష్టే ధ్యేయం : ఎంఎల్ఎ

ఏలూరు సిటీ : మహిళల ఆర్థిక పరిపుష్టే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఎ బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు ఎస్ఎంఆర్ స్టేడియం వద్దనున్న మున్సిపల్ షాదీఖానాలో సోమవారం మెప్మా ఆర్‌పిలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎ బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముందుచూపుతో మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా లోన్లు కేటాయిస్తుంటే కొందరు స్వయం సహాయక సంఘాల సభ్యులు వాటిని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను తమ సొంత అవసరాల కోసం కాకుండా యూనిట్ల స్థాపనకు కేటాయిస్తే ఆర్థిక పరిపుష్టి సాధించడం సులభతరమని సూచించారు. ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, టౌన్ సెక్రెటరీ రెడ్డి నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ నెరుసు గంగరాజు పాల్గొన్నారు.

అరటి రైతు కుదేలు..

టన్ను ధర కనీసం రూ.5 వేలు కూడా రావడం లేదు..
తోటలోనే మగ్గిపోతున్న పంట..
ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలి..
కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలి..
రైతన్నల వేడుకోలు

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని అక్కిరెడ్డిగూడెం, చెక్కపల్లి, ముసునూరు, కాట్రేనిపాడు, గోపవరం గ్రామాలు అరటి పంటకు పెట్టింది పేరు. అలాంటిది గత అరటి రేటు టన్ను ధర రూ.18 వేలు పలకగా ఈ సంవత్సరం పైన పేర్కొన్న గ్రామాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా పచ్చ అరటి అధిక ధరకు కౌలు తీసుకుని సాగుచేయగా నేడు కనీస ధరకు కూడా కొనే నాధుడు లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. దళారులు గతంలో తోట దగ్గరకి వచ్చి మరీ రేటు నిర్ణయించి, అడ్వాన్సు ఇచ్చి కొనేవారు. నేడు ఫస్ట్ క్వాలిటీ ధర రూ.5,900 నిర్ణయించి, రైతు నగదు ఇచ్చే సమయంలో ఆ రేటు లేదంటూ తగ్గించి ఇవ్వడంతో పాటు, మరలా తోటలో వున్న గెలలు కొనడానికి రావడం లేదంటూ రైతులు బాధపడుతున్నారు. అరటి కొనేవారికి రైతులు ఫోన్ చేస్తే రేపు వస్తాం, మాపు వస్తాం అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు తప్ప అరటికాయలు కోసిన పాపాన పోలేదని రైతన్నలు వాపోతున్నారు. ఇతర రాష్ట్రాలకు అరటి ఎగుమతి లేకపోవడంతో రేటు తగ్గిందని రైతులు చెప్పుకుంటున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో అరటి తగ్గడంతో సంవత్సరకాలం పండించిన పంట అమ్ముకుందామని చూస్తే కొనేవారు ఉండటం లేదని పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. మిగతా పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, పొగాకు, ఇలాంటి సీజనల్ పంటలు మూడు నుండి నాలుగు, ఐదు నెలల పంట కాలం మాత్రమే, కానీ అరటి పంట పదకొండు నెలల నుండి 12 నెలలపాటు సంవత్సరం పొడువునా పంటకు పెట్టుబడిపెడితే.. పండే పంటకు రేటు లేకపోవడం చాలా ఇబ్బందికరం. టన్ను

అరటి పంట లోడ్ చేస్తున్న కూలీలు

అరటి ధర రూ.15 వేలు వుంటే కనీసం రైతు పెట్టిన పెట్టుబడి, కౌలు మిగులుతుందంటున్నారు. ప్రభుత్వాలు అరటి రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని, అదేవిధంగా అరటి పంట దాచుకునే విధంగా కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఇంతా జరుగుతున్న ఉద్యానవన శాఖాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని అరటి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

రేగుల గోపాలకృష్ణ, రైతు

గత పదిహేను, ఇరవై సంవత్సరాల నుండి అరటి పంట 20-30 ఎకరాలలో సాగుచేస్తున్నాను. ఈ సంవత్సరం చాలా తక్కువ రేటు వుండటంతో రైతులకు కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు

కౌలు రైతు బర్మా సీతారామయ్య

నాకున్న 4-5 ఎకరాలతో పాటు సుమారు 10 ఎకరాలు, ఎకరం కౌలు రూ.40 వేల నుండి 60 వేల వరకు కౌలుకు తీసుకుని అరటి పంట సాగు చేస్తున్నాను. కనీసం కౌలు డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

ఎంపిడిఒగా శ్రీహరి

వేలేరుపాడు రూరల్ : మండల నూతన ఎంపిడిఒగా మాలావతు శ్రీహరి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో 2015వ సంవత్సరంలో ఇఒపిఆర్‌డిగా గత పది సంవత్సరాలుగా బాధ్యతలు చేపట్టి మండల ప్రజలకు గోదావరి ముంపు ప్రాంతాల సమయంలో కూడా ఎనలేని సేవలందించి అందరి మన్ననలు పొందారు. అధికారులు, మండల నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

నారాయణపురం సొసైటీ సిఇఒగా రంగ నరేష్

ఉంగుటూరు: నారాయణపురం సొసైటీ సిఇఒగా అయ్యంకి రంగ నరేష్ నియమితులయ్యారు. సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ కడియాల రవిశంకర్, డైరెక్టర్లు గౌతు బాల భాస్కర్, బొత్తా దుర్గారావు తీర్మానం చేసి రంగ నరేష్‌ను కార్యదర్శిగా(సిఇఒ) నియమించారు. ఇప్పటి వరకు ఇక్కడ సిఇఒగా వ్యవహరించిన యర్రా శ్రీనివాస్ స్థానంలో నరేష్ బాధ్యతలు చేపట్టారు.

సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టాలి : ఎడిఎ

ముదినేపల్లి : రైతులు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలని ఎడిఎ జి.వెంకటమణి అన్నారు. మండలంలోని వాడవల్లి, వణుదుర్రు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటమణి మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు.

రండి మా ప్రతిభ చూడండి..

సుద్ధముక్కలు తయారు చేస్తున్న విద్యార్థులు

విభిన్న ప్రతిభావంతులు సుద్ధముక్కల తయారీ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు చిన్న చిన్న వస్తువుల తయారీ పట్ల మక్కువ చూపుతున్నారు. ప్యానెల్ బోర్డులో వస్తువుల తయారీ వీడియోలు చూసి మేము సైతం తయారు చేస్తామంటూ ఆ విద్యార్థులు ముందుకు వచ్చారు. వారి కోరిక మేరకు ల్యాబ్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి కొని ఇచ్చిన చాక్ పీస్ తయారీ పరికరాన్ని ఉపయోగించి స్కూల్ అసిస్టెంట్ ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ రాఘవేంద్రరావు వారిని ప్రోత్సహిస్తూ వారి ముందు శుద్ధముక్కల తయారీని ప్రయోగ పూర్వకంగా చేయగా, మేము సైతం అంటూ విద్యార్థులు వారి సూచనలనుసరించి చక్కగా శుద్ధముక్కలు తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన ప్రధానోపాధ్యాయులు పి.సోమశేఖర్ మాట్లాడుతూ వీరు మానసిక వికలాంగులు అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా, క్రమశిక్షణగా శుద్ధముక్కల తయారీలో పాల్గొన్నారన్నారు. అలాగే వీరికి ఇతరత్రా చిన్న చిన్న వస్తువుల తయారీకి కూడా తర్ఫీదు ఇప్పించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మరికొంత మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ముదినేపల్లి : కుమార్తె కనిపించడం లేదంటూ తండ్రి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని వైవాకకు చెందిన దొడ్డకుల యామిని(21) ఏలూరు సిఆర్ రెడ్డి కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది. ఈనెల 15న వైవాకలోని ఇంటికి వచ్చింది. మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూడగా యామిని ఇంటిలో కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

ముసునూరు : మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన చేకూరి అనిల్, చాట్రాయి మండలం చాట్రాయి గ్రామానికి చెందిన జయషాలిని అను ఇరువురు ప్రేమించుకుని సోమవారం లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పెళ్లి చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తమకు తల్లిదండ్రుల నుంచి ఇబ్బంది, ప్రమాదం లేకుండా చూడాలని కోరారు. ఎస్ఐ ఎం.చిరంజీవి ఇరువురు తల్లిదండ్రులను పిలిపించి అవగాహన కల్పించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

ప్రమాదవశాత్తూ కాలువలో పడిన వ్యక్తి మృతి

ఏలూరు స్పోర్ట్స్ : అధికంగా మద్యం సేవించడం వల్ల ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు పడమరలాకుల్లో పడి కొట్టుకుపోయిన ఘటన ఏలూరు రూరల్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఏలూరు రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు రూరల్ పరిధిలోని గ్రీన్ సిటీ ప్రాంతానికి చెందిన కోట్ల ప్రసాద్(48) మంగళవారం మధ్యాహ్నం సమయంలో మద్యం సేవించి పడమరలాకుల వద్ద ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయాడు. అతని మృతదేహం కొత్తూరు జూట్‌మిల్ వద్ద లభించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జెడ్‌పి స్కూల్‌లో స్వచ్ఛత పక్వాడ

నూజివీడు టౌన్ : మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆదేశాల మేరకు మంగళవారం నుంచి స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పి.రవీంద్ర తెలిపారు. ప్రపంచాన్ని పరిశుభ్రంగా మార్చాలనే నిబద్ధత, తనతోనే ప్రారంభించి తన కుటుంబం, సమాజం కార్యాలయానికి వ్యాపిస్తుందన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో పరిశుభ్రంగా చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్రం, నాగరాజు, ఫిలో మిన, జయకుమారి, దుర్గామల్లేశ్వరరావు, షేక్ జాస్మిన్, వెంకట రమణ పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పాలని మహిళ ఆందోళన

ఏలూరు సిటీ : కులాంతర వివాహం చేసుకున్నామని తమ సొంత కుటుంబ సభ్యులే తన భర్తను పట్టుకొని కులం పేరుతో దూషించి అవమానించారని, తన భర్తకు క్షమాపణ చెప్పాలని కోరుతూ భార్య తన కుటుంబ సభ్యులకు చెందిన ఓ మిఠాయి దుకాణం వద్ద ఆందోళన చేపట్టిన ఘటన మంగళవారం ఏలూరులో చోటుచేసుకుంది. బాధితురాలు రంభ బాల రాజకుమారి మాట్లాడుతూ ఆర్యవైశ్య కులానికి చెందిన తాను నాయీ బ్రాహ్మణ కులానికి చెందిన రంభరాజాను 1998లో కులాంతర వివాహం చేసుకున్నట్లు తెలిపారు. ఆస్తి పంపకం కోసం మాట్లాడడానికి పిలిచి తన సోదరుడు ఆస్తిలో వాటా ఇచ్చేది లేదని చెప్పి తన భర్తను అవమానించారని అన్నారు. క్షమాపణ చెప్పకపోవడంతో బాధితులు ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రంబా శ్రీను, తాడివలస పవన్ కుమార్, కోడెలు శ్రీను, కె.రామచంద్రరావు, రంభా సతీష్, గురునాథ్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పాలకొల్లు వారి కోర్టులో
E.P.No.22/2024 in O.S.No.190/2022
Between:
చెరుకూరి రాజేశ్వరి ...DHR
Vs
పెచ్చెటి వీర వెంకట సత్యనారాయణ ...JDR
JDR: పెచ్చెటి వీర వెంకట సత్యనారాయణ S/o. సదాశివుడు, D.No: 45-2-21, వెలమగూడెం, పాలకొల్లు, ప॥గో॥జిల్లా, PJCJC
పై నెంబరు గ్రంధంలో DHR తన డిక్రీ బాకీ వసూళ్ళ కొరకు పిటీషన్ దాఖలా మీ షెడ్యూలు ఆస్తిని వేలం వేయించమని శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా నోటీసులు జారీచేసినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనలేనందున ఈ పత్రికాముఖంగా నోటీసులు జారీ ఉత్తర్వులు కోర్టు వారు యిచ్చియున్నారు. కావున ది. 24-09-2025 తేదిన ఉదయం గం. 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు ప్రత్యక్షంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియెడల సదరు గ్రంధం మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.
బొంతు నాగభూషణరావు (గాంధీ)
బొంతు ప్రతిభ
అడ్వకేట్స్
పాలకొల్లు
పాలకొల్లు
ది. 16-09-2025
సెల్: 98495 92095

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 99/2021
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Somisetty Anjali & Others ...Opponents
Notice to Opponents 1 & 2 1. Somisetty Anjali, W/o. Koteswara Rao, R/o. D. No. 5-32, M.R.C. Colony, Satrampadu, Eluru, West Godavari District.
(Opponent No. 1)
2. Medidi Ajit Kumar, S/o. Rajendra Rao, R/o. Maruthi Nagar, Chintalapudi, West Godavari District.
(Opponent No. 2)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 26-09-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana, Advocate Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 100/2021
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Pydipati Hanumantha Rao & Others ...Opponents
Notice to Opponents 1,3 & 4
1. Pydipati Hanumantha Rao, S/o. Satyanarayana, R/o. Q. No: 7, Police Line, Manjeera Block, Ameenapeta, Eluru, West Godavari District.
...(Opponent No. 1)
2. Digamarthy Narasimha Rao, S/o. Sundara Rao, R/o. Plot No.303, Sri Sai Nilayam, Padamara Veedhi, Eluru, West Godavari District.
(Opponent No. 3)
3. Talari Venkata Ramesh, S/o. Bhaskara Rao, R/o. D. No: 2-68/1, 5th ward, Bhagya Nagar, Tangellamudi, Eluru, West Godavari District.
(Opponent No. 4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana, Advocate Eluru

IN THE COURT OF 1st ADDITIONAL DISTRICT JUDGE ELURU
E.P.No.95/2024 in O.S.No.3/2016
Between:
Alla Venkata Narasimha Rao ...Decree-Holder
And
Prasadapu Venkateswara Rao And others ...Judgement-Debtors
NOTICE
JDR No.1:
Prasadapu Venkateswara Rao, Son of Nagabhushanam, D.No. 5-21, Madepalli Village, Jalipudi Post, Eluru Mandal.
Whereas the Decree-Holder filed E.P. for sale of E.P. schedule property for recovery of the decree debt in O.S.No.3/2016. The Honourable court order notice under order 21 Rule 66 C.P.C. to Judgement-debtor No.1.
Whereas as the notice addressed to the Judgement-debtor No.1 in the above E.P. not be served as last known address and the notice could not be served;
Whereas the Honorable court ordered notice to Judgement-debtor No.1 in the above E.P. by substituted service by way of publication;
You, are hereby called upon to appear in person or through Advocate before this Honourable court Eluru on 19-09-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Execution petition will be decided ex-parte.
(As per court orders)
DEVULAPALLI SREE RAM
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru Advocates
Date: 16-09-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 70/2024
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Muggalla Vara Prasad Babu & Others ...Opponents
Notice to Opponents 2 & 3
1. Uba Ramesh, S/o. Subba Rao, R/o. D. No. 5-33-5, Kanuru Post, Peravali Mandal, West Godavari District.
(Opponent No. 2)
2. Ginni Durga Prasad, S/o. Krishna, R/o. D. No. 15-16-25, 5th ward, Undrajavaram Road, Tanuku, West Godavari District.
(Opponent No. 3)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 26-09-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on 26-09-2025 at10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana, Advocate Eluru

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం పట్టణం, శ్రీహరి పేట, బూరడ దుర్గా హరేష్ తండ్రి: సత్యనారాయణ అను నేను నా యొక్క పాస్పోర్ట్ పడిపోయింది. మా ఇంటి దగ్గర నుండి నరసాపురం మార్కెట్ లో ఉన్న జిరాక్స్ షాపుకి బైక్ పై వెళుతుండగా నా యొక్క పాస్పోర్ట్ పడిపోయింది. పాస్పోర్ట్ నెంబర్ : **T8541060** గల పాస్పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

బూరడ దుర్గా హరేష్
తండ్రి: బూరడ సత్యనారాయణ
డోర్ నెం: 5-1-69/43
కుళాయి చెరువు రోడ్డు, శ్రీహరి పేట
నరసాపురం పట్టణం, ప॥గో॥జిల్లా
సెల్ నెం: 93902 26687

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 09/2025
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Bandi Venkateswara Rao & Others ...Opponents
Notice to Opponents 1 to 5
1. Bandi Venkateswara Rao, S/o. Mastan, R/o. D. No. 12-5-12, Bavisettyvaripeta, Eluru, Eluru District.
(Opponent No. 1)
2. Garnipudi Ratna Prabhakar, S/o. James, R/o. D. No. 3-104, Dwaraka Nagar Tangellamudi, Eluru, Eluru District
(Opponent No. 2)
3. Penmetsa Sri Venkata Satya Siva Naga Raju, S/o. Narasimha Raju, R/o. Flat No.102, Sai Balaji Estate, Sathavahana Nagar, Eluru, Eluru District.
(Opponent No. 3)
4. Mohammed Rehman, S/o. Ibrahim, R/o. D. No. 7B-6-33, Eastran Street Eluru. Eluru District.
(Opponent No. 4)
5. Mohammed Mujibur Rehman, S/o. Mastan Shariff, R/o. D. No. 1-28-1-120, 2nd Street, Santhi Nagar, Eluru, Eluru District.
(Opponent No. 5)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana, Advocate Eluru

ది సిటిజన్ కో- ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
CCS Estd. 1997
హెడ్ ఆఫీసు : 11-7-194, హుడా కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్-500 035.
ఫోన్ నెం.040-42617061
Website : www.citizensociety.co.in

బంగారు ఆభరణముల బహిరంగ వేలము

బంగారు ఆభరణములపై మా భీమవరం శాఖ ద్వారా ఋణములు తీసుకున్న సంబంధికులందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 30-06-2025 నాటికి ఎవరి ఖాతాలైతే బకాయిపడినవో (అనగా 30-06-2024 వరకు ఋణము తీసుకున్న ఋణగ్రహీతలు) అట్టి ఋణ గ్రహీతలచే సొసైటీలో తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణముల బహిరంగ వేలాన్ని ఎక్కడ ఎట్లా ఉన్నది అక్కడ, అలాగే ప్రాతిపదిక మీద 23-09-2025 మంగళవారం నాడు మా భీమవరం శాఖ ఆవరణలో ఉ.గం.10.30 ని.లకు నిర్వహించుటకు నిశ్చయింపబడినది. అట్టి ఖాతాల వివరములు భీమవరం బ్రాంచి నోటీసు బోర్డు యందు నందు పొందుపరచబడినవి.
ఆసక్తి కలవారు రూ.5000/- డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. ఏ నోటీసు లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సొసైటీకి హక్కు గలదు. పాటదారుల ఏ ఆఫరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సొసైటీకి హక్కుకలదు.
ఇతర వివరములకు భీమవరం శాఖాధికారి ఫోన్ : 8498055182 సంప్రదించగలరు / శాఖాధికారి

పురపాలక సంఘ కార్యాలయము
భీమవరం
వేలము నోటీసు

ఆర్.ఒ.సి. నెం.1547/2025/ఇ2/ఎ1, ది. 15-09-2025

ఐటమ్-1: భీమవరం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మరియు బుధవారం మార్కెట్ సర్వీస్ రిజర్వాయర్-1, మొదలగు ప్రదేశములలో పాడైపోయి ఉపయోగములో లేని వాహనములు మరియు ఇతర స్క్రాప్ మెటీరియల్ తరలించుకొని పోవుటకు గాను ది. 22-09-2025 సాయంత్రం గం॥ 4.00లకు భీమవరం పురపాలక సంఘ కార్యాలయములో శ్రీయుత కమీషనరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలములో పాల్గొనదలచిన వారు రూ. 2,35,000/- లను డిపాజిట్‌గా చెల్లించి వేలము పాటలో పాల్గొనవలెను.
ఐటమ్-2 : 8వ వార్డు నందు గల చినరంగని పాలెం మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల శిధిలావస్థ స్థితిలో ఉన్నందున సదరు రేకుల షెడ్డును నేలమట్టమునకు తొలగించి సదరు తొలగించబడిన స్క్రాప్ మెటీరియల్‌ను తరలించుకొని పోవుటకు గాను మరియు ఖాళీ స్థలముగా డిపార్ట్మెంటు వారికి అప్పగించుటకు గాను ది. 22-09-2025 సాయంత్రం గం॥ 4.00లకు భీమవరం పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలములో పాల్గొనదలచిన వారు రూ. 40,000/- లను డిపాజిట్‌గా చెల్లించి వేలము పాటలో పాల్గొనవలెను.
ఐటమ్-1: మరియు 2 ల పూర్తి వివరములను భీమవరం పురపాలక సంఘ కార్యాలయంలో సంప్రదించి తెలుసుకొనవలెను.

కమిషనర్
భీమవరం పురపాలక సంఘం

ప్రకటన

నా క్లయింట్ చిటకన యల్.వి.వి.యస్.యస్.వి. ప్రసాద్, తండ్రి : మల్లిఖార్జునరావు (లేటు) వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు తండ్రిగారైన చిటకన మల్లిఖార్జునరావు గారు ఆయన జీవితకాలంలో అనుభవించిన స్థిర, చర ఆస్తులు ఆయన జీవితానంతరం కలుగజేసే హక్కులను నిర్దేశిస్తూ తేది : 11-10-2016న నమోదు కాని (అన్ రిజిష్టర్డ్) వీలునామా వ్రాయించి ఆయన పూర్తి సమ్మతిన అంగీకారంతో సదరు స్థిర, చర ఆస్తుల వివరాలను మరియు ఆ ఆస్తులను ఆయన సంతానం ఎలా అనుభవించాలో తెలియేసినారు. ఆ తదుపరి తేది 11-11-2018న ఆయన స్వర్గస్తులైనారు. ఈ వీలునామానే చివరి వీలునామాగా భావించి మరియు చిటకన మల్లిఖార్జునరావుగారి ఆదేశాల మేరకు స్థిర, చర ఆస్తుల వివరాలు పొందు పరుస్తూ తేది 30-3-2025 తేదీన పారీఖత్తు (పార్టీషన్) దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసినారు. పార్టీషన్ దస్తావేజు నెం. 5031/2025 పైన తెలుపబడిన నమోదు కాని వీలునామా, పార్టీషన్ దస్తావేజు సంబంధిత అన్ని రకాల ఒరిజినల్ దస్తావేజులు, పట్టాదారు పాస్ పుస్తకాలు పూర్తిస్థాయి రికార్డ్ నా క్లయింట్ దగ్గర ఉన్నాయి. కావున వీలునామా మరియు పార్టీషన్ దస్తావేజు రీత్యా సంబంధిత ఆన్‌లైన్లు, పాస్‌బుక్‌ల జారీ, అమ్మకాలు, అనుభవించే విధానాలలోనూ ఎవరికైనా, ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించబడును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్‌ను ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No.13/2025
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Tadepalligudem, West Godavari District. ...Disputant
AND
Gadireddy Sridhar & Others ...Opponents
Notice to Opponents 1 to 4
1. Gadireddy Sridhar, S/o. Radha Krishna Murthy, R/o. H. No: 14-32-1/4, Ambadkar Nagar, Tadepalligudem, West Godavari District.
(Opponent No. 1)
2. Jalluri Venkateswara Rao, S/o. Nageswara Rao, R/o. D. No. 12-1-7/4, Kobbari Thota Tadepalligudem, West Godavari District. (Opponent No. 2) 3. Yalla Appala Naidu, S/o. Bangaru Naidu, R/o. D. No. 24A-1-13/A, Near Ashok Nagar, Eluru, Eluru District.
(Opponent No. 3)
4. Vadakattu Venkata Satya Naga Sambayya, S/o. Mohan Rao, R/o. D. No. 3-6-13, T. Nagar, Rajahmundry, East Godavari District.
(Opponent No. 4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana, Advocate Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 71/2024
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Vennamaneni Ravi & Others ...Opponents
Notice to Opponents 2 to 4
1. Pulapaka Ravindra, S/o. Moses, R/o. D .No. 16B-7-71, C/o. Subba Rao, Hanuman Nagar, Venkatapuram Panchayathi, Eluru, Eluru District.
(Opponent No. 2)
2. Korra Raja, S/o. Lakshmudu, R/o. D. No: L.I.G-17, Housing Board Colony, Vatluru, Eluru District.
(Opponent No. 3)
3. Gorrela Srininvasa Rao, S/o. Appa Rao, R/o. D. No: G-14/13, Housing Board Colony, SC Railway, Vatluru, Eluru District
(Opponent No. 4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honoura ble Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09- 2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana, Advocate Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 67/2024
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Vijjarathi Nagamani & Others ...Opponents
Notice to Opponents 1 to 5
1. Vijjarathi Nagamani, W/o. Vijjarathi Suri Babu, R/o. D. No. 24C-6/10-19, Pamuladibba, Near Balayogi Bridge, R.R. Peta, Eluru, Eluru District.
(Opponent No. 1)
2. Vijjarathi Suri Babu, S/o. Chinna Appa Rao, R/o. D. No. 24C-6/10-19, Pamuladibba, Near Balayogi Bridge, R.R. Peta, Eluru, Eluru District.
(Opponent No. 2)
3. Dhanukonda Appa Rao, S/o. Narasimha Murthy, R/o. D. No. 20B - 6-115, Kankanalavari Street, Word No. 15, Kothapeta, Eluru, Eluru District.
(Opponent No. 3)
4. Pilla Jagruthi, W/o. Majji Srinivasa Rao, R/o. D. No. 103, Manikanta Towers, Eluru, Eluru District.
(Opponent No. 4)
5. Pilla Venkata Durga Prasad, S/o. Appa Rao, R/o. D. No. 24C-6-10/19, Pamuladibba, Near Balayogi Bridge, R.R. Peta, Eluru, Eluru District.
(Opponent No. 5)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09- 2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. SATYANARAYANA, Advocate Eluru